# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 5 జనవరి 2025 | ■ 11 పేజీలు




ఆసిఫాబాద్ జిల్లాలోని జీసీసీ మేనేజర్ బొజ్జ నాయక్‌ను సస్పెండ్ చేస్తూ ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల జీసీసీకి సంబంధించిన సరుకులను పక్కదారి పట్టిస్తున్నట్లు ఉన్నతాధికారుల నివేదిక మేరకు ఆయనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## జీసీసీ మేనేజర్ బొజ్జ నాయక్ సస్పెన్షన్?

**ఉత్తర్వులు జారీ చేసిన ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా**



కవ్వాల అభయారణ్యంలోని జన్నారం రేంజ్ చింతగూడ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మధుకర్‌ను కాళేశ్వరం జోన్ సీసీఎఫ్ ప్రభాకర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించారనే అభియోగం మేరకు మధుకర్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

చింతగూడ సెక్షన్ అధికారి

## మధుకర్ సస్పెన్షన్

**విధుల్లో నిర్లక్ష్యం వహించారనే అభియోగం మేరకు**




వివరాలు 9లో


# ప్రజల కోసం అర్ధరాత్రి

- ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్దకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- అటవీ అధికారుల నిర్వాకంతో చెక్ పోస్ట్ వద్ద భారీగా నిలిచిపోయిన వాహనాలు
- కొత్త నిబంధనలపై ఎమ్మెల్యే ఆగ్రహం
- ఉన్నతాధికారులను నిలదీసి వాహనాలను పంపించిన ఎమ్మెల్యే

■ ప్రభాతసమాచారం, ప్రత్యేక ప్రతినిధి

గతంలో ఎన్నడు విధంగా రాత్రి తొమ్మిది గంటల తరువాత కవ్వాల్ అభయ్యారణ్యం గుండా చిన్న వాహనాలు వెళ్ళకూడదని అటవీ అధికారులు కొత్త నిభందనలు తీసుకోరావడంతో శనివారం రాత్రి ఉట్నూర్ మండలం కొత్త గూడ చెక్ పోస్ట్ వద్ద భారీగా కార్లు, ఇతర చిన్న వాహనాలను చెక్ పోస్ట్ సిబ్బంది నిలిపివేశారు. దీంతో ఎముకలు కొరికే చలిలో కార్లలో ప్రయాణిస్తున్న స్త్రీలు వృద్దులు పడరాని పాట్లు పడ్డారు. చెక్ పోస్ట్ వద్ద భారీగా చిన్న వాహనాలు నిలిచిపోయాని తెలుసుకొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హుటాహుటిన స్వయంగా కారు నడుపుకుంటు అర్ధ రాత్రి 12 గంటలకు కొత్త గూడ చెక్ పోస్ట్‌కు చేరుకొన్నారు. అక్కడ ప్రయాణికులతో మాట్లాడారు.

జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా

## దుర్గం లక్ష్మి నారాయణ

వైస్ చైర్మన్‌గా సయ్యద్ ఫసిఉల్ల

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం







రోడ్డు ప్రమాదాల

## నియంత్రణ అందరి బాధ్యత



# రహదారి భద్రతపై అవగాహన కల్పించాలి


## కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





**మంచిర్యాల, జనవరి 4 (ప్రభాత సమాచారం)** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణపై పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, రవాణా, విద్యా శాఖల అధికారులు, ఆర్.టి.సి. అధికారులతో రహదారి భద్రత మాసోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ఈ నెల 31వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేసే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్)లను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లాలో రోడ్డు భద్రత అవగాహన కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలు జరిగిన వెంటనే గాయపడిన వారిని అంబులెన్స్ ద్వారా సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని, అంబులెన్స్, ఆసుపత్రులు, రహదారులకు లింకేజ్ చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు తెలుసుకొని ఉండాలని, మండల, జిల్లా కేంద్రాలలో విద్యార్థులతో ర్యాలీ, రంగోలి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను విద్యార్థులకు పాఠ్యాంశాలలో చేర్చే విధంగా చర్యలు తీసుకుంటామని, రోడ్డు భద్రతా నియమాలను ఒకసారి కంటే ఎక్కువగా ఉల్లంఘించిన వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో తిరిగి లైసెన్స్ జారీకి వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందిస్తున్నామని తెలిపారు. రోడ్డు భద్రత నిబంధనలపై సామాజిక మాధ్యమాల వేదికగా విస్తృత ప్రచారం కల్పించాలని, ఎంపిక చేయబడిన పాఠశాలల్లో ట్రాఫిక్ పార్క్ ఏర్పాటు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులను భాగస్వామ్యం చేస్తూ అవగాహన శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు భద్రతా నియమ, నిబంధనల పుస్తకాలను స్థానిక భాషలోకి అనువదించి జిల్లా అధికారిక వెబ్సైట్లలో నమోదు చేయాలని, మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రహదారి భద్రత మాసోత్సవాలను జిల్లాలో విజయవంతం చేసే దిశగా అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని, మూలమలుపులు, వేగనిరోధకాలు, వేగ పరిమితి, యుటర్న్, ఇతర సూచికలను ఏర్పాటు చేసి వాహనదారుల రక్షణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రహదారుల మరమ్మతులు జరిగే ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రమాదాల నియంత్రణలో భాగంగా విస్తృత స్థాయి తనిఖీలు చేపట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, విద్యార్థులతో ర్యాలీలు, పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలలో విద్యార్థులకు ప్రమాదాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏసీపీ ప్రకాష్, జిల్లా రవాణా శాఖ అధికారి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.


# సీఎంను కలిసిన మాజీ జడ్పీటీసీ గోక గణేష్



**తలమడుగు, జనవరి 4 (ప్రభాత సమాచారం)** తలమడుగు మండల మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు విషయాలను వారితో చర్చించారని తెలిపారు.

# సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్, జనవరి 4 (ప్రభాత సమాచారం)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో వాంకిడి మండలానికి చెందిన లబ్ధిదారులకు తన ఛాంబర్‌లో శనివారం ఎమ్మెల్యే కోవ లక్ష్మి సీఎం సహాయ నిధి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# విహారయాత్రకు విద్యార్థులు




**ముథోల్, జనవరి 4 (ప్రభాత సమాచారం)** కల్లూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రకు శనివారం బయలుదేరారు. బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనం అనంతరం నిజామాబాద్ జిల్లాలోని అలీసాగర్ అందాలు పార్కులో ఆహ్లాదంగా గడిపారు. విద్యార్థుల వెంట ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర రావు, ఉపాధ్యాయులు పద్మలత, సుజాత, బరుకుంట నవీన్, రవీందర్‌లున్నారు.

# విద్యార్థులకు బహుమతుల ప్రదానం

**కాగజ్‌నగర్, జనవరి 4 (ప్రభాత సమాచారం)** కాగజ్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్)లో తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం టిఎస్ఎస్ టిఎఫ్ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవ పరీక్ష కార్యక్రమంలో పాల్గొన్న వివిధ మండలాల విద్యార్థులకు కొత్తపల్లి వెంకటలక్ష్మి – చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్–అనిత దంపతులు భోజన వసతి కల్పించారు. జిల్లాస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్‌ను టిఎస్ఎస్‌టిఎఫ్ ఉపాధ్యాయ ఫోరం సంఘ ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ శేఖర్, రవిశంకర్, జైలాలాజీ పాల్గొన్నారు.



# పుస్తక పఠనంతో ఎన్నో ప్రయోజనాలు

**ఆదిలాబాద్, జనవరి 4 (ప్రభాత సమాచారం)** పుస్తక పఠనంతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, అవి చదవడం వల్ల ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చు అని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. శనివారం వివేక జాగృతి ఆధ్వర్యంలో స్థానిక లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన బుక్స్ ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టాల్ లో ఉన్న పుస్తకాలను పరిశీలించి వాటిని చదివారు. స్వామి వివేకానంద ప్రపంచ దృష్టిని ఆకర్షించగలిగారని విద్యార్థులకు సూచించారు. అంత గొప్ప వ్యక్తి ఆలోచనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. స్వామి వివేకానంద జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.



కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, శ్రీకృష్ణ సేవా సమితి నాయకులు, పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్ పటాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కడెం ప్రాజెక్టు నీటిని విడుదల చేయనున్న ఎమ్మెల్యే

**కడెం, జనవరి 4 (ప్రభాత సమాచారం)** ఖానాపూర్ నియోజకవర్గంలోని సదర్మాట్, కడెం ప్రాజెక్టుల ఆయకట్టు పరిధిలోని పంటలకు ఎమ్మెల్యే బొజ్జు సాగునీటిని విడుదల చేయనున్నారని ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. రబీ సీజన్‌కు సంబంధించి ఆయా ప్రాజెక్టుల పరిధిలో ఉన్న రైతుల పొలాల్లో వేసే పంటల కోసం ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు ఆదివారం ఉదయం 10 గంటలకు సాగునీటిని విడుదల చేయనున్నారని వారు వెల్లడించారు. విషయాన్ని రైతులు గమనించాలని సూచించారు.



# 6న జిల్లా యూత్ ఫెస్టివల్ విజేతలు రిపోర్టు చేయాలి

## యువజన క్రీడాశాఖ అధికారి కీర్తి రాజీవ్‌రు

**మంచిర్యాల, జనవరి 4 (ప్రభాత సమాచారం)** జిల్లాలో నిర్వహించిన యూత్ ఫెస్టివ్‌లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాబడిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ నెల 6వ తేదీన ఉదయం 4 గం॥లకు మంచిర్యాల ఆర్.టి.సి. బస్టాండ్లో రిపోర్టు చేయాలని జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి కీర్తి రాజీవ్‌రు ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6, 7 తేదీలలో సికింద్రాబాద్ లోని బోర్డ్స్ క్లబ్స్, ట్యాంక్ బండ్, యువజన సర్వీసుల ప్రధాన కార్యాలయం ఆడిటోరియంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాలకు హాజరు కావాలని తెలిపారు. డిక్లమేషన్ విభాగంలో మంచిర్యాల సాంఘిక సంక్షేమ కళాశాలకు చెందిన ఆర్. సౌమ్య, టి.ఎం.ఆర్.ఎస్.కు చెందిన ఎ. లిఖిత, పొయెట్రీ విభాగంలో మందమర్రి సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల / జూనియర్ కళాశాలకు చెందిన బి. శ్రీవల్లి, స్టోరీ రైటింగ్ విభాగంలో మందమర్రి తెలంగాణ ఆదర్శ పాఠశాల / జూనియర్ కళాశాలకు చెందిన ఎ. అంజలి, పెయింటింగ్ విభాగంలో మందమర్రి తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన ఎ. వర్ష, సైన్స్ ఫెయిర్ విభాగంలో మంచిర్యాల టి.ఎం.ఆర్.కు చెందిన ఇన్షా తస్నీమ్, టి. అమూల్య, గ్రూప్ ఫోక్ డాన్స్ విభాగంలో మందమర్రి తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన ఎన్.విష్ణుప్రియ, ఎన్.అఖ్య, స్నేహితవర్మ, ఈ. అక్షయ, శ్రీనాగ భవ్య, ఎ. అలేఖ్య, బి. హర్షిణి, బి. వైశాలి, ఎల్. శేష్విత, కె. శృతి, గ్రూప్ ఫోక్ సాంగ్ విభాగంలో మందమర్రి తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన జె. మౌనిక, డి.మాలతి, బి. కాంతి, ఎ.దీక్షితలను ఎంపికయ్యారని తెలిపారు. వీరికి కోచ్ మేనేజర్లుగా వి.రజని, ఎం.ఎ. చాందిని, యు. శోభారాణి వ్యవహరిస్తారని తెలిపారు. అభ్యర్థులు 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, వయస్సు ధృవీకరణ పత్రం, బోనఫైడ్, ఎస్.ఎస్.సి. మెమో జిరాక్స్ ప్రతులతో సకాలంలో హాజరు కావాలని, ఇతర వివరాలకు 9963539234 నంబర్లో సంప్రదించాలని తెలిపారు.

# రోడ్డు ప్రమాదల నియంత్రణకు పటిష్ట చర్యలు






**ఆదిలాబాద్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

రోడ్డు భద్రతా మాసోత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శనివారం రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఆటో రిక్షా కార్మికులకు అవగాహన ర్యాలినీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్‌లో రోడ్డు భద్రతా మాసోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ ఆదిలాబాద్‌లో జరిగిన మూడు కార్యక్రమాలు ఉచిత కంటి చూపు పరీక్ష దుర్గం ట్రస్టు ఆధ్వర్యంలో ఆదిలాబాద్ ఆర్టీవో ఆఫీస్‌లో 150 మంది డ్రైవర్లకు ఆటో డ్రైవర్లకు, స్కూల్ బస్సు డ్రైవర్లకు, ట్రావెల్స్ బస్ డ్రైవర్లకు ట్రాక్టర్ ట్రైలర్ డ్రైవర్లకు ఇతరులకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామల దేవి ఉప రవాణా కమిషనర్ పి.రవీందర్ కుమార్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్టీ భవన్‌లో 500 మంది విద్యార్థులు, డ్రైవర్లతో రోడ్డు భద్రత అవగాహన సదస్సు ఉద్దేశించి ఉప రవాణా కమిషనర్ రవీందర్ కుమార్, డిటిఓ ఎస్ శ్రీనివాస్ ఎంబీఏలు శ్రీనివాస్, ప్రదీప్, యశ్వంత్ కుమార్, ఏఎంవీలు హరిచంద్ర కుమార్, విజయ్ కుమార్, ప్రత్యూష విద్యధర రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడారు. మాట్లాడడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ నా వంతు బాధ్యతను నిర్వహిస్తాను హెల్మెట్‌ను ధరించడం భారంగా కాకుండా బాధ్యతగా భావిస్తాను రోడ్డు భద్రత సూత్రాలను తప్పకుండా పాటిస్తాను నా కుటుంబ సభ్యులను తోటి వారిని సహచరులను ఈ నిబంధనలు పాటించే విధంగా చైతన్య పరుస్తానని ఇదంతా ఈ దేశ పౌరునిగా ప్రమాదరహిత సమాజాన్ని నెలకొల్పడంలో త్రికరణ శుద్ధిగా నా కర్తవ్యాన్ని కొనసాగిస్తానని ఆత్మ సాక్షిగా ప్రతిజ్ఞ చేశారు.

### హైమన్ డార్ఫ్, బెట్టి ఎలిజిబెత్

## వర్ధంతిని విజయవంతం చేయాలి



**బెజ్జూర్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేంద్రంలోని ఆదివాసి భవన్‌లో శనివారం గిరిజన నాయకులు సమావేశమై ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్, బెట్టి ఎలిజిబెత్ దంపతుల వర్ధంతి సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల సరిమేడి మాట్లాడుతూ... అడవిబిడ్డల జీవన స్థితిగతులను అధ్యయనం చేయడానికి తమ జీవితాన్ని ధారపోసి ఆదివాసిల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన మహామనిషి ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ అన్నారు. 11న హైమన్ డార్ఫ్, బెట్టి ఎలిజిబెత్ దంపతుల వర్ధంతి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజ్ కొండ సేవా సమితి రాయి సెంటర్ బెజ్జూర్ మండల్ కొడప శంకర్, సడ్మెక రమేష్, కొర్త తిరుపతి, కోయ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు సిడం సకరం, మహిళా సంఘం అధ్యక్షురాలు పోర్తేటి శ్రీదేవి, ఏనుక శంకర్, ఆత్రం బక్కయ్య, పోరిశెట్టి పద్మ, పెద్దల శంకర, మానేపల్లి మల్లేష్, కొమరం కనకయ్య, కోడప పార్వతి, ఎడ్ల మహేష్, సీడం అంజు తదితరులు ఉన్నారు.

### ఐదు సంవత్సరాలలోపు పిల్లల

# మాతృ మరణాలను తగ్గించండి


**ఆదిలాబాద్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

0 నుండి 5 సంవత్సరాల శిశు మరణాలు జరగకుండా నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గత ఏడాదిలో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగిన శిశు మరణాల పై మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లను శిశు మరణాలకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. శిశు మరణాలు జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని, శిశు మరణాలను నివారించడానికి తగిన చర్యలు చేపట్టాలని డీఎంఅండ్‌హెచ్‌ఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ప్రోగ్రాం ఆఫీసర్, తదితరులు ఉన్నారు. అంతకుముందు అంగన్వాడి టీచర్లు, ఆయాల పదవీ విరమణ ఆత్మీయ సమ్మేళనంలో శనివారం పీర్టీయూ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ రాజర్షి షా పాల్గొని మెమొంటోతో సన్మానించారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తే ప్రత్యేక గుర్తింపు సాధించవచ్చని అన్నారు. పట్టణంలో శనివారం పలువురు అంగన్వాడి టీచర్లు, ఆయాల పదవి విరమణ ఆత్మీయ సమ్మేళనంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. అనంతరం అంగన్వాడి టీచర్లు, ఆయాల సేవలను కొనియాడుతూ వారిని సన్మానించారు. అంగన్వాడి టీచర్ రాధ పదవి విరమణ పొందిన నేపథ్యంలో ఆమెను సత్కరించి అభినందనలు తెలియచేశారు. విధి నిర్వహణలో వారు కనబరిచిన చిత్తశుద్ధిని కొనియాడుతూ... వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్, పీడీ సబిత, సంక్షేమ అధికారిని మిల్కా పాల్గొన్నారు.




### ఆరోగ్య పాఠశాల కార్యక్రమంపై

## ఆదిలాబాద్ కలెక్టర్ రివ్యూ



**ఆదిలాబాద్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా మూడవ రివ్యూ సమావేశాన్ని శనివారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో చేపడుతున్న కార్యక్రమాల వివరాలు వాటి వల్ల కలిగిన ప్రయోజనాలు 43 పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు స్టూడెంట్ ఛాంపియన్స్ కలెక్టర్ రాజర్షి షా తో నేరుగా పంచుకున్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో చదువుతున్న పెద్ద పిల్లలు ఎవరికైతే గుట్కా తంబాకు సిగరెట్ తాగడం వంటి చెడు వ్యసనాలను మానేషం అని తెలియజేశారు. అంతేకాకుండా తల్లిదండ్రులలో కూడా ఇలాంటి మార్పు పిల్లలు కోరుతున్నామని తెలిపారు. మోడల్ స్కూల్ గుడిహత్నూర్ కు చెందిన స్టూడెంట్ ఛాంపియన్ 2025 ముగిసేకల్లా తండ్రితో చెడు వ్యసనాలు పూర్తిగా మానేస్తానని తెలియజేశారు. అలాగే జెడ్పిహెచ్‌ఎస్ సిరిసన్న పాఠశాలలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమాలను వినూత్నంగా ఆటల ద్వారా కొనసాగిస్తున్నామని వైకుంఠపాళిలో ఆరోగ్య పాఠశాల సంబంధించిన పూర్తి సమాచారాన్ని పొందుపరిచి తద్వారా పిల్లలతో ఆటలాడించి కార్యక్రమ అంశాలను అవగాహన కల్పిస్తున్నారు. జడ్పిహెచ్‌ఎస్ తోశం పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుసంధానం నుంచి ఆరోగ్య పాఠశాల కార్యక్రమాలతో సహా పాఠ్యాంశాలను కూడా బోధిస్తున్నామని తద్వారా సమయాన్ని తగ్గించడమే కాకుండా పిల్లలు ఆసక్తికరంగా నేర్చుకుంటున్నారని పాఠశాల హెచ్‌ఎం గోపాల్ సింగ్ తిలావత్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు సంతోష్ పేర్కొన్నారు. అనంతరం స్టూడెంట్ చాంపియన్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో డీఈఓ ప్రణీత, ఆరోగ్య పాఠశాల అనుసంధానకర్త అజయ్ పాల్గొన్నారు.



## పూలాజీ బాబా బోధనలు అనుసరణీయం : ఎమ్మెల్యే హరీష్ బాబు



**కాగజ్‌నగర్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో శనివారం శ్రీ శ్రీశ్రీ పరమహంస సద్గురు పూలాజీ బాబా ధ్యాన మందిర 17వ వార్షిక మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ వ్యసనాలకు దూరంగా ఉంటూ పూలాజీ బాబా అడుగుజాడల్లో, ఆధ్యాత్మిక బాటలో నడవాలన్నారు. ఆయన మనల్ని సన్మార్గంలో ఆధ్యాత్మికత వైపు నడిపారని, ప్రజలందరూ ఇటువంటి కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ వీరభద్ర చారి, మాజీ ఎంపిటిసి ఘరామి, హన్మంతు, చందు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను కలిసిన ఐటిడీప

## ఈఈ జాదవ్ తానాజీ



**బోథ్ (ఆదిలాబాద్), జనవరి 4 (ప్రభాత సమాచారం)**

నేరదిగొండ, ఉట్నూర్ ఐటిడీఏ ఈఈగా బాధ్యతలు స్వీకరించిన జాధవ్ తానాజీ శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఈఈ గా బాధ్యతలు స్వీకరించిన తానాజీను ఎమ్మెల్యే సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధన్‌రాజ్, పాండురంగ్, ట్రైబల్ డిఈఈలు, ఏఈలు ఉన్నారు.

# చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు చర్యలు




**మంచిర్యాల, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లాలోని గూడెం ఎత్తిపోతల పథకం క్రింద యాసంగి పంట చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్రావు, మంచిర్యాల చీఫ్ ఇంజనీర్ బద్రినారాయణ, డి. ఈ. దశరథం లతో కలిసి రైతు సంఘాల ప్రతినిధులు, రైతులతో యాసంగి పంటకు సాగునీటి విడుదలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గూడెం ఎత్తిపోతల పథకం క్రింద యాసంగి పంట చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సాగునీటి విడుదలలో ఏమైనా సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, నీటి వృధాను నివారించేందుకు రైతులు తమ వంతు కృషి చేయాలని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ యాసంగి పంటకు గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా విడుదల చేసే సాగునీటిని రైతులు క్రమశిక్షణతో వినియోగించుకోవాలని, నీటి వృధా అరికట్టేందుకు అవసరమైన మెళకువలను సంబంధిత అధికారుల ద్వారా తెలుసుకోవాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం సాగు నీటిని విడుదల చేసేందుకు కార్యచరణ రూపొందించాలని, తదనుగుణంగా నీటిని విడుదల చేసే వివరాలను రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యచరణ ప్రకారం విడుదల చేసే నీటిని రైతులు సద్వినియోగపర్చుకోవాలని తెలిపారు. యాసంగిలో గూడెం ఎత్తిపోతల పథకం క్రింద 69 వేల ఎకరాలు ఆయకట్టు సాగు అవుతుందని, దండేపల్లి, లక్షెట్టిపేట మండలాల పరిధిలో రెండున్నర రోజులు, హాజీపూర్ మండల పరిధిలో 2 రోజుల పాటు సాగునీటిని విడుదల చేయడం జరుగుతుందని, ఈ నెల 5వ తేదీ నుండి ఏప్రిల్ 25వ తేదీ వరకు నీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఈ.ఈ.లు జాకీర్, రాజేందర్, కీర్తి, సంబంధిత అధికారులు, రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**జైనూర్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, గంజాయి, మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్, నూతన చట్టాల గురించి శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల జైనూర్ సీఐ, ఎస్సై, ఆసిఫాబాద్ కళ బృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్లో భాగంగా ప్రజలు, విద్యార్థులకు నూతన చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పోలీస్ శాఖ ప్రజలకు ఏ విధంగా సేవలు అందిస్తుంది జిల్లాలో ఏ స్థాయి అధికారులు ఉంటారు తదితర అంశాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయని, గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, గూగుల్ పే ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు, విద్యార్థులను ఎవరైనా వేధించినా, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా ఆసిఫాబాద్ షీ టీమ్ నెంబర్ 8712670564 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించాలన్నారు. జైనూర్ సి.ఐ రమేష్ ఎస్సై సాగర్, ఉపాధ్యాయులు, కళబృందం సభ్యులు రాంచందర్, రోహిత్,చంద్రశేఖర్, రజిత, సంఘవి పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి



**దహేగాం, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
దహేగాం మండలం ఇట్యాల గ్రామం శివారులో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు శనివారం టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ సీఐ రాణాప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం. మొత్తం 12 మందిని పేకాట ఆడుతుండగా ఐదుగురిని పట్టుకున్నామని, మరో 7గురుపరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. వారి వద్ద నుండి రూ.35, 320/- నగదు స్వాధీనం చేసుకొని వారిని పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

# సీనియర్ నాయకుడు రొకండ్ల రమేష్ గుండెపోటుతో మృతి

## పార్టీలకతీతంగా నేతల సంతాపం





**ఆదిలాబాద్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
గుండెపోటుతో ప్రధాన పార్టీ సీనియర్ నాయకులు మృతి చెందిన సంఘటనతో ఆ పార్టీలో విషాదాన్ని నింపింది. తమ పార్టీలో ఇక సీనియర్ పెద్ద నాయకుడు ఇక లేడన్న వార్తను పార్టీ కార్యవర్గం జీర్ణించుకోలేకపోతున్నారు. జైనథ్ మండలం మాండగడ గ్రామానికి చెందిన రొకండ్ల రమేష్ (65) ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్నారు. శనివారం ఆయనకు ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుటుంబీకులు ఆదిలాబాద్ పట్టణంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న ఆయనను మాజీ మంత్రి జోగురామన్న సైతం పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్యం పై ఆరా తీశారు. ఇంతలోనే ఆయన చికిత్స పొందుతూ శ్వాస విడిచిన వార్త వచ్చింది. దింతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన అంత్యక్రియలను ఆదివారం ఉదయం పట్టణంలోని జీవస్ ఎస్టేట్ లో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి పట్ల రాజకీయ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**ఇదీ రొకండ్ల రాజకీయ ప్రస్థానం..!**

- 1989 జైనథ్ మండలంలో మొట్టమొదటి సారి టీడీపీ నుండి ఎంపిపీగా బాధ్యతలు నిర్వహించారు.
- 2001 నుండి తెలంగాణ ఉద్యమంలో పని చేశారు.
- 2022లో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు.
- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీమంత్రి జోగు రామన్న ప్రోత్సాహంతో జిల్లా రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు
- జైనథ్ మండల నాయకుడిగా జోగురామన్నతో కలిసి రొకండ్ల తన రాజకీయ ప్రస్తానాన్ని కొనసాగించారు.

**రొకండ్ల మృతికి సీపీఐ(ఎం) సంతాపం..**
మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రొకండ్ల రమేష్ మృతికీ సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు లంక రాఘవులు, సీనియర్ నాయకులు బండి దత్తాత్రి సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు.

**రొకండ్ల మరణం పార్టీకి తీరనిలోటు..**
రొకండ్ల రమేష్ సింగిల్ విండో చైర్మన్గా, ఎంపీపీ గానూ సేవలందించారు. ఆయన మృతి పట్ల మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు నాయకులు ప్రగాఢ సానుభూతి తెలియ చేశారు. పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పని చేస్తూ శ్రేణులకు దిశా నిర్దేశం చేసే ఆయన మృతి పార్టీకి తీరని లోటని జోగు రామన్న పేర్కొన్నారు. మృదు స్వభావిగా, మంచికి మారు పేరుగా నిలిచిన ఆయన మృతి బాధాకరమన్నారు.



## డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావుకి ఆహ్వాన పత్రిక అందజేత

**నిర్మల్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలోని దేవరకోట దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు ఈనెల 10వ తేదీన వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం, 13వ తేదీ స్వామివారి కళ్యాణం సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావుకు శనివారం ఆహ్వాన పత్రికను అందజేశారు. మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్ పాల్గొన్నారు.

## వ్యాపారస్తులు విధిగా లైసెన్స్ తీసుకోవాలి



**ముథోల్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
వ్యాపారస్తులు విధిగా ట్రేడ్ లైసెన్స్ లను తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం ముథోల్లో గ్రామ పంచాయతీ సిబ్బంది ఇంటి పన్ను వసూలు చేస్తున్న తీరును పరిశీలించారు. స్థానిక షాపుల్లో ట్రెడ్ లైసెన్స్ జారీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటేగడువులోగా జారీ చేయడం జరుగుతుందన్నారు.


## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



**బేల, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
రైతులు రబీలో సాగు చేస్తున్నటువంటి శనగ పంటల ఎండు తెగులు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని బేల మండల వ్యవసాయ శాఖ అధికారి సాయి తేజ అన్నారు. శనివారం మండలంలోని సాంగిడి గ్రామ శివారులో పలు పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. తెగులు నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. మండల విస్తరణ అధికారి వినయ్ కుమార్, రైతులు ఆకాశ్, నితిన్, సుధాకర్ పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ..

**మందమర్రి, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
మందమర్రి కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జిల్లా అఖిల భారత యాదవ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బండి సదానందం శుక్రవారం హైదరబాద్లో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర యాదవ సంఘం క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**ఆదిలాబాద్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ సీఎం రిలీఫ్ ఫండ్ 21 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్య సేవలు అందకపోవడంతో కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని అన్నారు. వైద్యం కోసం ఆస్పత్రిలో చేరిన వారికి పూర్తి సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఆకుల ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

## టోల్ ప్లాజా కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి



**ఆదిలాబాద్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా పరిధిలోని టోల్ ప్లాజాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆదిలాబాద్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి కిరణ్ కోరారు. ఈ విషయమై శనివారం కామారెడ్డిలోని ఎన్హెచ్ఎఐ ప్రైమరీ ఇంప్లిమెంటేషన్ యూనిట్‌లో పీడీ శ్రీనివాసరావుకు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆశన్న కోరారు.

## మంచిర్యాలను సుందరంగా తీర్చిదిద్దుతా

**మంచిర్యాల, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తి చేసి మంచిర్యాలను సర్వాంగ సుందరంగా మారుస్తానని ఎమ్మెల్యే ప్రేంసాగంరావు అన్నారు. శనివారం పట్టణంలోని మహా ప్రస్తాన నిర్మాణ పనులను, మార్కెట్ ఏరియాలో రోడ్డు వెడల్పు కార్యక్రమాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీని మూడు సంవత్సరాల్లో యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి మాటను నిలబెట్టుకుంటానన్నారు. శివరాత్రి పండుగ లోపు మహాప్రస్తాన నిర్మాణం, మాతా శిశు ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, సెల్లార్ తవ్వకాలు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, రాళ్లవాగు ఇరువైపులా కరకట్ట నిర్మాణ పనులు ప్రారంభించడానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వ్యాపారస్థులకు ఇబ్బందులు కలగకుండా పనులు జరిపించాలన్నారు. అండర్ గ్రౌండ్ పనులను పైలట్ ప్రాజెక్టు కింద చేపడతామని అన్నారు. మున్సిపాలిటీ కార్పొరేషన్‌గా మారితే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంలో ప్రథమ స్థానంలో నిలుపుతానన్నారు. సింగరేణి కార్మికులకు ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కమిషనర్ మారుతి ప్రసాద్, వైస్ చైర్మన్ మహేష్, మజూద్ ఆలీ పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు ప్రతీ విద్యార్థిపై దృష్టి సారించాలి

### ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా



**ఉట్నూర్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఐటిడిఎ పిఓ కుష్బుబు గుప్తా ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి జన్నారం మండలంలోని ఆశ్రమ పాఠశాలను శనివారం ఉదయం ఉట్నూర్ మండలం బాలర, బాలిక ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు .10వ తరగతి విద్య బోధన ఎలా జరుగుతుంది అని 10 వ తరగతి విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి సిలబస్ త్వరగా పూర్తాయి విధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. మొవా లడ్డు డైట్ మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. రక్తహీనత అరికట్టెల విటమిన్ సి గల టాబ్లెట్ లను అందించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల అటెండెన్స్, స్టాక్ రిజిస్టార్లను పరిశీలించారు. ఈ సందర్బంగా పిఓ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ డైట్ మెనూ ప్రకారం పోషక విలువలు గల పచ్చి ఆకు కూరగాయల ఆహారాన్ని మరియు మొవా లడ్డు, గుడ్లు, పాలు రాగి మాల్టా అందించాలన్నారు సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఔషధాల రిజిస్టార్ పరిశీలించి ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.. ఏమైనా మరమ్మతులు ఉంటే తెలియజేయాలన్నారు.

## మహిళల రక్షణకు చర్యలు

### ఎస్పీ డీవీ శ్రీనివాసరావు



**ఆసిఫాబాద్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసు కుంటామని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. విద్యార్థుల ర్యాగింగ్, ఇవిటిజింగ్ పై ప్రత్యేక నిఘా ఉందని, మహిళలను వేధింపులకు గురి చేస్తేనూతన చట్టాలతో నేర స్తులకు కఠిన శిక్షలు అమలు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. రోడ్లపై వెళ్లేటప్పుడు ఎవరైనా ఉద్దేశపూర్వకంగా అవ హేళనగా మాట్లాడుతూ వేధింపులకు 100 లేదా 8712670564, 8712670575 నెంబర్ లకు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. మహిళల రక్షణకు కోసం షిటింలు పని చేస్తున్నాయని గుర్తు చేశారు. బాధిత మహిళలు షిటింతో పాటు భరోసా సెంటర్ ద్వారా మహిళా పోలీసులు సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

## రోడ్డు భద్రతా ప్రమాణాలపై విస్తృత అవగాహన కల్పించాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




**ఆదిలాబాద్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. శనివారం హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతా మాసోత్సవం ప్రాధాన్యతను గుర్తిస్తూ, ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను నిర్వహించాలని, విద్యార్థులు, చిన్నారులలో రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా, మండల కేంద్రాలలో ర్యాలీలు చేపట్టాలని అన్నారు. రవాణా, పోలీస్, విద్యాశాఖలు, రోడ్లు - భవనాలు, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుపాన్లు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు, ప్రాణాంతక వ్యాధులతో పోలిస్తే రోడ్డు ప్రమాదాల కారణంగా అత్యధికంగా ప్రాణనష్టం సంభవిస్తుందని అన్నారు. ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా ప్రమాణాల ఆవశ్యకత గురించి పాఠ్యాంశాల్లో పొందుపర్చేలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో మళ్ళీ జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సుల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, నిత్యావసర సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని, నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ పడకూడదని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ట్రైనీ కలెక్టర్ అభి గ్యాన్, డిప్యూటి ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రవీందర్ కుమార్, డీఎస్పీ జీవన్ రెడ్డి, వినోద్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో చెట్ల నరికివేత

### అధికారుల తీరుపై అసహనం..

**బెల్లంపల్లి, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

పదేళ్ల క్రితం ఎంపీడీవో కార్యాలయం ఆవ రణలో నాటిన మొక్కలు వృక్షాలు అయ్యాయి. కంచే చేను మేసిన చందంగా అధికారుల తీరు బెల్లంపల్లిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నాటిన మొక్కలు వృక్షాలుగా ఎదిగాయి. అధికారుల బాధ్యతారహిత్యానికి నేలకూలాయి. రూ.6లక్షల50 నిధులతో ఎంపీడీవో కార్యాలయం ముందు మహిళా శక్తి క్యాంటీన్ నిర్మించారు. క్యాంటీన్ ప్రారంభోత్సవం కోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రారంభోత్సవ సభకు కార్యాలయం ఆవరణలో ఉన్న వృక్షాలు అసౌకర్యంగా భావించిన అధికారులు వాటిని తొలగించారు. ఏపుగా పెరిగిన 15 చెట్లను అధికారులు నరికి వేయించడంపై బెల్లంపల్లిలో చర్చనీయాంశం మైంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎంపీడీవో ఆఫీసు ఆవరణలో నాటిన చెట్లను కాపాడాల్సిన అధికారులే నిబంధనలను ఉల్లంఘించారు. చెట్లు నరికివేసిన అధికారులు నిర్వాకంపై సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మహిళా శక్తి క్యాంటీన్ ఓపెనింగ్ కోసమనీ ఇటీవ లనే అధికారులు 15 చెట్లను నరికి వేయించినట్లు తెలుస్తోంది. పెరిగిన వృక్షాలను కాపా డాల్సిన అధికారులే చెట్లను నరికి వేయడం పట్ల పలు విమర్శలు పెల్లుబికుతున్నాయి. అటవీ శాఖ అనుమతి తీసుకోకుండానే సదరు అధికాలు చెట్ల ను నరికి వేయించారనీ తెలుస్తోంది. అధికారుల తీరుపై పర్యా వరణ అభిమానులు భగ్గుమంటున్నారు.

## హమాలీల వేతనాలు పెంచాలి



**నిర్మల్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల వేతనాల ఫైనల్ జీవోను వెంటనే విడుదల చేయాలని టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి కే రాజన్న డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సివిల్ సప్లయ్ హమాలీలు చేపట్టిన సమ్మె శిబిరాన్ని ఆయన శనివారం పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కే లక్ష్మి, సీపీఐ సీనియర్ నాయకుడు ఎస్ఎన్ రెడ్డి, ఏఐటీయూసీ నాయకుడు ఫయాజ్తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ.. వెంటనే సివిల్ సప్లయ్ గోదాముల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సాయి, పుండలీక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

## ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ ఆలం - సిరిచెల్మలో పోలీసుల ఆధ్వర్యంలో వైద్య శిబిరం








**ఇచ్చోడ, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీలు, మారుమూల గ్రామాల ప్రజలు అభివృద్ధి చెందాలి ఆరోగ్యాలను కాపాడుకుంటూ ఉండాలనే సదుద్దేశంతో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా శనివారం ఇచ్చోడ మండలంలోని సిరిచల్మా గ్రామం నందు మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటుతో పాటు శీతాకాల దృష్ట్యా 2000 దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మొదటగా గ్రామ ప్రజలు సాంప్రదాయ డప్పు వాయిద్యాల నడుమ జిల్లా ఎస్పీకి మరియు ఉట్నూర్ ఏఎస్పీ సాధారణంగా ఆహ్వానం పలికి అంబేద్కర్ కొమరం భీం విగ్రహాలకు పూలమాలలను ధరింపజేసి నివాళులర్పించారు. తదుపరి పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతిని అందజేసి ప్రోత్సహించారు. క్రైమ్ బారిన మోసపోకుండా జాగ్రత్తలపై మరియు తదితర అంశాలపై పాట రూపంలో కలలను ప్రదర్శిస్తూ ప్రజలకు అర్థమయ్యే విధంగా గోండి భాషలో తెలియజేస్తూ అవగాహనను కల్పించారు. డిపిఆర్ఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక శాఖ వారి బృందంచే చదువు ప్రాముఖ్యత, ఆరోగ్యం ఆవశ్యకతను ప్రజలకు అర్థమయ్యేలా సులువైన భాష నందు పాట రూపంలో అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమం మొదటిలో సైబర్ క్రైమ్ డిఎస్పి హసీబుల్లా ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ పై పూర్తి అవగాహనను ప్రజలకు కల్పించి చైతన్యపరచడం జరిగింది. ఎస్పీ గౌష్ ఆలం మాట్లాడుతూ గంజాయి యువత యొక్క భవిష్య త్తును నాశనం చేస్తుందని, గంజాయి పండించడం వల్ల ప్రభుత్వ ప్రయోజనాలు లభించమని తెలియజేశారు. మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలను సేవించడం ద్వారా సమాజంలోని చెడును ప్రారంభించడం జరుగుతుందని దానిని అరికట్టడానికి తల్లిదండ్రులు పెద్దలు కృషిచేయాలని సూచించారు. ఇచ్చోడ మరియు సిరికొండ మండలాలకు చెందిన 12 గ్రామాల ప్రజలు పాల్గొని హైదరాబాద్‌లోని రోటరీ క్లబ్ సహకారంతో దాదాపు 2000 బ్లాంకెట్లను ఆదివాసి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. శీతాకాలం నందు ఈ బ్లాంకెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని పాల్గొన్న ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా రిమ్స్ నందు వైద్య సేవలు అందిస్తున్న 15 మంది వైద్యులు పాల్గొన్నారు.






---

### శరీరానికే వైకల్యం.. మస్సుకు కాదు

# లూయి బ్రెయిలీ జయంతి



**నిర్మల్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం అంధుల లిపి సృష్టికర్త లూయి బ్రెయిలీ 216 వ జయంతి వేడుకలను సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లూయి బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు అంధులతో కలిసి అదనపు కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, అంధుల జీవితాలలో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి లూయిస్ బ్రెయిలీ అని కొనియాడారు. లూయి బ్రెయిలీ బ్రెయిలీ లిపి కనుగొనడంతో అంధులు సైతం విద్య నేర్చుకోగలుగుతున్నారని తెలిపారు. ఆయన చేసిన కృషి వల్లనే అంధులు అనేక రంగాల్లో భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. నేడు అంధులు విద్యను అభ్యసించి ఉద్యోగాల్లో స్థిరపడుటకు బ్రెయిలీ లిపియే ముఖ్య కారణమని అన్నారు. అంధులు నిరాశ చెందకుండా, బ్రెయిలీ లిపిని నేర్చుకుని జీవితంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎసిడిపిఓ నాగలక్ష్మి, సిడిపిఓ లు, అంధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంపై దృష్టి సారించాలి



**వేమనపల్లి, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఆర్‌డీవో కిషన్ సూచించారు. శనివారం నీల్వాయి, కేతనపల్లి, ముల్కలపేట గ్రామాల్లో జరుగుతున్న నర్సరీ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వచ్చే హరితహారం కోసం మొక్కల పెంపకంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అన్ని గ్రామాల్లో మునగ, వెదురు, ఈత, తాడి, నీలగిరి మొక్కలను పెంచాలన్నారు. ఉపాధిహామీ పథకంలో భాగం గా ఫాంఫాండ్ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. రూ. 300 గరిష్ట వేతనం పొందాలని, ప్రతీ జాబ్ కార్డుదారుడు వంద రోజులు పని పూర్తి చేసుకోవాలన్నారు. ముల్కలపేట గ్రామపంచాయతీలో ఇందిరాక్రాంతి పథకంలో మంజూరైన ఊర కోళ్ల పెంపకాన్ని పరిశీలించి సూచనలు చేశారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో సత్యప్రసాద్, ఏపీఎం ఉమారాణి, ఈసీ మధుకర్, కార్యదర్శులు అశోక్, జాపర్, పాల్గొన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా చేపడు తున్న పనులు నాణ్యతగా ఉండాలని డీఆర్‌డీవో కిషన్ అన్నారు. శనివారం మల్లంపేట, సర్వాయిపేట నర్సరీల్లో మొక్కల ఎదుగుదలకు చేపట్టాల్సిన పనులపై సూచనలు చేశారు. ఎంపీడీవో లక్ష్మయ్య పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లల సంక్షేమానికి కృషి

## అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, గర్భిణులు, బాలింతలు, కిశోరబాలికల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అదనపు కలెక్టర్ దీపక్‌తివారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ గ్రామంలోని అంగన్ వాడీకేంద్రాన్ని జిల్లా సంక్షేమాధికారి ఆడెపు భాస్కర్‌తో కలిసి సందర్శించారు. కేంద్రంలో సదుపాయాలు, పరిసరాలు, ఆహారసామాగ్రి నాణ్యత పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, ఇతరమౌళిక సదుపా యాలను పూర్తిస్థాయిలో కల్పించాలని ఆదేశించారు. పిల్లల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. శారీ రక, మానసిక ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారి సంక్షేమంపై ప్రత్యే కదృష్టి సారించాలన్నారు. గర్భిణులు తమ వివరాలను సమీప ప్రాథమికఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నమోదు చేసుకుని సమయానుసారంగా వైద్య పరీక్షలు నిర్వహించుకునే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ ఈఈ ప్రభాకర్, మున్సి పల్ కమిషనర్ భుజంగరావు, సీడీపీఎ సదియ ఉన్నారు.





### మాటలు కాదు..

# అభివృద్ధి చేసి చూపిస్తాం

## మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్

**ముథోల్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
కొంతమంది నాయకులు కొబ్బరికాయలు కొట్టి అభివృద్ధిని మరిచిపోతున్నారని ముథోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ ఆరోపించారు. నియోజకవర్గం కేంద్ర మైన ముథోల్ లో శనివారం మహాలక్ష్మి ఆలయం నుండి గాంధీ చౌక్ వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముథోల్‌లో జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క సహకారంతో రూ. 80లక్షలతో సంవత్సరకాలంలోనే సిసి రోడ్డు, డ్రైనేజీలను మంజూరు చేయించడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి తాను ఓడిపోయినప్పటికీ ఇచ్చిన మాట నెరవేర్చడానికి సిసి రోడ్డు, డ్రైనేజీని మంజూరు చేయించినట్లు తెలిపారు. గతంలో 10 సంవత్సరాలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలుపొందిన ముథోల్‌ను పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలోనే ముథోల్ అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో నియోజకవర్గాన్ని రంగాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. కొందరు నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. ముథోల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. మహాలక్ష్మి టెంపుల్ నుండి గాంధీ చౌక్ వరకు రోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్‌ను మాజీ ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. కార్యక్రమంల మాజీ ఎంపీపీ ఎజాజోద్దీన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల గంగారెడ్డి, యూత్ అధ్యక్షుడు దుడ్డు ప్రసాద్, నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, పతంగి కిషన్, రావుల శ్రీనివాస్, అజీజ్, ఖాలిద్ పటేల్, ఇమ్రాన్ ఖాన్, దిగంబర్, శంకర్ చంద్రే,బోజరాం పటేల్, నజీమ్, షమీమ్, రాజు, కిరన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు చర్యలు : రామగుండం సీపీ శ్రీనివాస్

**మంచిర్యాల, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
ప్రమాదాల నివారణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయనున్నట్లు రామగుండం కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. శనివారం రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, చీరాల జిల్లా రోడ్డు భద్రత ప్రమాదాల నివారణపై పోలీసు అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర రహదారులపై నిర్ణీత వేగానికి వందనాలు తూచా తప్పకుండా పాటించాలని ఇందుకోసం సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని అధి కారులకు ఆదేశాలు జారీ చేశారు. రహదారులపై ప్రతిరోజు నిఘ ఉంచుతూ అధిక వేగంతో వెళ్లే వాహనాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకోసం రామ గుండం కమిషనరేట్ లో మూడు స్పీడ్ గన్ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమిషనరేట్ వ్యాప్తంగా నిత్యం ప్రమాదాలు జరిగే 53 ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించడం జరిగిందన్నారు. బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాలు చోటు చేసుకోకుండా పోలీస్ ఆధ్వర్యంలో పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనదారులు అతివేగాన్ని అదుపులో ఉంచుకొని ప్రమాదాల బారిన పడకుండా ప్రతి చోట అవగాహన కార్యక్రమాలు చేపట్టానలని సూచించారు.



# రహదారుల భద్రతా మాసోత్సవాలను నిర్వహించాలి

## కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**నిర్మల్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
రహదారుల భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రవాణా శాఖ అధికారులతో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్‌లు, ఎస్పీలు, రవాణా శాఖ అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రహదారుల భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ మాసోత్సవాల్లో భాగంగా ప్రజలందరికీ రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలపై విద్యార్థి దశ నుంచే అవగహణ కలిగి ఉండేలా పాఠశాలల్లో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించాలన్నారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంబవించే ప్రదేశాలను గుర్తించి, తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో విద్యార్థులచే అవగహణ ర్యాలీలు చేపట్టాలని తెలిపారు. అనుకోని విధంగా ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం నివారించేందుకై ఆసుపత్రులకు, అంబులెన్సులకు మద్య ప్రత్యేక లింకేజీని ఏర్పాటు చేయాలని తెలిపారు. మాసోత్సవాలకే పరిమితం కాకుండా, నిరంతరం ఈ కార్యక్రమాలను కొనసాగించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి భద్రత మాసోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రదేశాల్లో హెచ్చరికల బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని విద్యాసంస్థల్లో అవగహన కార్యక్రమాలు నిర్వహించి, గ్రామాల్లో ర్యాలీలు చేపట్టాలని తెలిపారు. పోలీసు, రవాణా శాఖల అధికారుల సమన్వయంతో రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నారు. ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాలను నివారించాలని ఆదేశించారు. ప్రతీ ఒక్క వాహన దారునికి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. తరుచూ వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతీ ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా అవగహన కల్పించాలన్నారు. ఆటో, లారీ తదితర వాహనాల సంఘాల వారితో సమావేశాలు నిర్వహించి ప్రతీ వాహర చోదకుడు రోడ్డు భద్రతా నియమాలను పాటించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతీ వాహనానికి వాహన బీమా కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ జానకి షర్మిళ, అద నపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, అదనపు ఎస్పీ ఉపేంద్రా రెడ్డి, ప్రాంతీయ రవాణా అధికారి దుర్గాప్రసాద్, బైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహేందర్, డీఈఓ పి. రామారావు, డిఎంహెచ్ఓ రాజేంధర్, నిర్మల్ ఆర్టీసీ డిపో మేనే జర్ ప్రతిమా రెడ్డి, అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## జిల్లాకు చేరిన ఓటర్ల తుది జాబితా



**ఆదిలాబాద్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
ఓటరు జాబితా సంక్షిప్తసవరణ 2025 లో భాగంగా రూపొందించిన జిల్లా ఓటర్ల తుది జాబితాను ఈసీ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా ఎన్ని కల అధికారి, కలెక్టర్ ఈనెల 6న ప్రకటించనున్నారు. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాలకు సంబంధించిన ఓటరు జాబితాలు జిల్లా కేంద్రానికి చేరాయి. వాటిని కలెక్టరేట్ సమావేశ మందిరంలో భద్రపర్చిన అధికారులు గ్రామాల వారీగా సిద్ధం చేసిన జాబితాలను శనివారం రెవెన్యూ ఉద్యోగులకు అందజేశారు. వీటిని ఆర్డీవో, సబ్ కలెక్టర్ కార్యాలయాలతో పాటు జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాలు, పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 6న ప్రదర్శించనున్నారు. బీఎల్వోల వద్ద కూడా అందుబాటులో ఉంచనున్నారు.

## సబ్ స్టేషన్ సందర్శించిన ఎమ్మెల్యే

**బోథ్ (ఆదిలాబాద్), జనవరి 4 (ప్రభాత సమాచారం)**
బోథ్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పలు సమస్యలపై అధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా కరెంటు సబ్ స్టేషన్ ను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సం దర్శించారు. ఇటీవల బోథ్ రైతులు కరెంటు కష్టాలపై ఎమ్మెల్యేని కలిసి విన్నవించగా ఈ సందర్భంగా ప్రజల సౌకర్యాల దృష్ట్యా అనిల్ జాదవ్ ప్రత్యేక చొరవతో బోథ్ సబ్ స్టేషన్ లో నిర్మిస్తున్న 5MVA పవర్ ట్రాన్స్ఫార్మర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిసిటీ సి ఈ జె ఆర్ చౌహన్ తో మాట్లాడి పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందజేయాలని తెలిపారు.

# డ్రైవర్లకు కంటి చూపు కీలకం



**ఆదిలాబాద్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి కంటి చూపు ఎంతో అవసరమని డిప్యూటీ ట్రాన్స్పోర్టు కమిషనర్ వి.రవీందర్ కుమార్ అన్నారు. . జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా దుర్గం ట్రస్టు ఆధ్వర్యంలో స్కూల్ బస్సు డ్రైవర్లకు శనివారం నేత్రవైద్య శిబిరం నిర్వహించారు. ఆర్టీవో కార్యాలయంలో నిర్వహించిన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. స్కూల్ పిల్లలను తీసుకెళ్లే డ్రైవర్లకు కంటి చూపు ఎంతో అవసరమన్నారు. లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించాలని సూచించారు. ఇందులో ఆర్టీసీ ఆర్ఎం సోలోమన్, ఎంవీఐ శ్రీనివాన్, ఏఎంవీఐలు హరిందర్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఎంహెచో నరేందర్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

# భైంసాలో జిల్లా స్థాయి ఖేల్‌ఖూద్ పోటీలు

## విలువలతో కూడిన విద్య సరస్వతి శిశు మందిరాలతో సాధ్యమం : ఎంపీ గోడం నగేష్



**ముథోల్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
విలువలతో కూడిన విద్య సరస్వతి శిశు మందిరాలతో సాధ్యమని ఎంపీ గోడం నగేష్ అన్నారు. శనివారం భైంసా లోని సరస్వతి శిశుమందిర్ సుభద్ర వాటిక లో జిల్లా స్థాయి ఖేల్ ఖుద్ పోటీలను ఎమ్మెల్యే రామారావు పటేల్ తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. 1967 నుంచి నిర్మల్ జిల్లా నుండి సరస్వతి శిశుమందిరాలు ప్రారంభమై నేడు రాష్ట్రమంతా పాంశాలలు వెలిసి వేలాది మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారన్నారు. దివంగత మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ మాశెట్టివార్ శిశు మందిరా లకు విశిష్ట సేవలు అందించాలని ఈ సేవలను ఇక్కడ ప్రాంతవాసులు ఎన్నటికీ మర్చిపోరన్నారు. తమ తల్లి స్మారకర్థం కోట్లాది రూపాయల విలువైన భూమి శిశు మందిరాలకు ఇవ్వడం ఆయన సేవకు నిదర్శనమన్నారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఆట పోటీల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. శిశు మందిర్ అభివృద్ధికి తమవంతుగా పాటుపడతామన్నారు. భవన, ప్రహరీ గోడ నిర్మాణానికి తమ వంతుగా నిధులు ఇవ్వనున్నట్లు చెప్పారు. అనంతరం క్రీడాజ్యోతి వెలిగించి, పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో విద్యా పీఠం అదిలాబాద్ విభాగ్ అధ్యక్షులు డాక్టర్ దామోదర్ రెడ్డి, పూర్వ విద్యార్థి పరిషత్ అధ్యక్షులు హరిస్మ రణ్ రెడ్డి, మండల విద్యాధికారి సుభాష్, రమేష్ మాశెట్టి వార్ పాల్గొన్నారు.



## వంద శాతం ఫలితాల సాధనకు కృషి

### అదనపు కలెక్టర్ దీపక్ తివారి...

**కాగజ్‌నగర్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
రానున్న 10వ తరగతి వార్షిక పరీక్షలలో జిల్లా విద్యా శాఖ రూపొందించిన శతశాతం సాధన కార్యక్రమం ద్వారా 100 శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, మధ్యాహ్న భోజన నాణ్యత, రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడంతో పాటు నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. తరగతి గదిలో 10వ తరగతి విద్యార్థులకు గణితంలో ప్రశ్నలు వేసి వారి పఠన సామర్థ్యాలను పరీక్షించి ఎక్కువ మార్కులు సాధించడానికి అనుసరించే పద్ధతులను వివరించారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున ప్రత్యేక కార్యచరణ రూపొందించి పకడ్బందీగా అమలు చేయాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు గడువులోగా సిలబస్ పూర్తి చేసి వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిందని, నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని అధికారులను ఆదేశించారు. వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వైన్యప్రాణులను వేడిటాడితే కఠిన చర్యలు




**బెజ్జూర్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
వన్యప్రాణులను వేటాడితే చర్యలు తప్పవని కాగజ్ నగర్ ఎఫ్డీవో సుశాంత్ సుఖేవ్ అన్నారు. మండలంలోని ఏటిగూడ, గబ్బాయి గ్రామాల్లో శనివారం నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. అడవుల సంరక్షణను ప్రతిఒక్కరూ బాధ్యతగా భావించాలన్నారు. పంటల రక్షణ పేరుతో విద్యుత్ తీగలు, ఉచ్చులు, విషప్రయోగం చేయవద్దని సూచించారు. వన్యప్రాణులు సంచరిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అనంతరం టెజ్జూర్, సులుగుపల్లి, జైహిద్పూర్ ప్లాంటేషన్లను పరిశీలించారు. ఆయన వెంట ఎస్ఆర్వో ముసావీర్, డీఆర్వో శ్రావణ్, ఎఫ్ఎస్వోలు, బీట్ అధికారులు ఉన్నారు.

# నియోజకవర్గంలో వంద కోట్లతో అభివృద్ధి పనులు

■ మందమర్రి మున్సిపాలిటీల్లో వంద కోట్లతో అమృత్ పథకం పనులు ■ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి ■ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**చెన్నూర్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

చెన్నూరు నియోజకవర్గంలో వంద కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి అన్నారు. శనివారం ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో వసతి గృహ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభి వృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజలకు మంచినీటి సరఫరా కోసం చెన్నూరు, క్యాతనపల్లి, మందమర్రి మున్సిపాలిటీల్లో వంద కోట్లతో అమృత్ పథకం పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. చెన్నూరు మున్సిపాలిటీలో 80 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బందిని నియమించేందుకు మంత్రి దామోదర రాజనర్సింహను కలిశామన్నారు. నియోజక వర్గంలో అక్రమ దందాలను అరికట్టన్నారు. బావు రావుపేటలో రూ.1.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభి వృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తహసీల్దార్ మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. ఇందారం, ముదిగుంట గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి కృషి



చేస్తుందన్నారు. నియోజక వర్గంలోని ప్రతీ గ్రామంలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయిందని, అయినప్పటికీ తమ ప్రభుత్వం ప్రజల సంక్షేమాభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తోందని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలన కుంభకోణాలకు నిలయంగా మారిందని, ఈ ఫార్ములా రేస్ అడ్వాన్స్‌గా చెల్లింపు జరిగిందనేది వాస్తవం కాదా అన్నారు. తప్పు చేయనప్పుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. చెన్నూరు నియోజకవర్గంలో వంద కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నాని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. తక్కువ టెండర్ల ద్వారా పనులు దక్కించుకున్న వారు నాణ్యతతో పనులు చేయకుంటే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో కచ్చితంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, నాయకులు సుదర్శన్, ఉపేందర్‌గౌడ్ పాల్గొన్నారు. మాల మహానాడు నాయకులు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని కలిసి చేపట్టే కార్యక్రమాలను వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మాలలంతా ఏకతాటిపై ఉండాలని, సంఘం పటిష్టత చాటాలని తెలిపారు. రాములు, లక్ష్మణ్, నర్సింగ్ పాల్గొన్నారు.

# వైకల్యాన్ని అధిగమించి ఎంచుకున్న రంగాలలో విజయం సాధించాలి

**మంచిర్యాల, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

ఎందరో అంధ దివ్యాంగులు తమ వైకల్యాన్ని అధిగమించి తాము ఎంచుకున్న రంగాలలో విజయం సాధించారని, వారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. శనివారం లూయిస్ బ్రెయిలీ 216వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్వీరు లతో కలిసి హాజరై అంధ దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు వైకల్యం ఉందని నిరాశ పడకుండా వైకల్యాన్ని ఎదురించి ఉన్నత స్థాయిలో నిలిచిన వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు. లూయి బ్రెయిలీ అంధులకు అందించిన సేవలు చిరస్మరణీయమని, లూయి బ్రెయిలీ అందించిన బ్రెయిలీ లిపి ద్వారా ఎంతో మంది అంధులు ఉన్నత స్థానాలలో నిలిచారని అన్నారు. వైకల్యం అనేది శరీరానికి మాత్రమేనని మనసుకు, ఆలోచనకు కాదని, పిల్లలు అందరు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, ఎంచుకున్న లక్ష్యాన్ని అధిగమించి మరింత మందికి స్ఫూర్తిగా నిలువాలని ఆకాంక్షించారు. ఎఫ్ఆర్ఓ ఫర్జానా బేగం, డిసిపిఓ ఆనంద్, అధికారులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థి ఎంపిక



**ఆసిఫాబాద్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి రవి జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ యాదగిరి తెలిపారు. పాఠశాల ఆవరణ శనివారం పీడీ శంకర్తో కలిసి విద్యార్థిని అభినందించారు. ఇటీవల నిజామాబాద్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన రవి జాతీయస్థాయికి ఎంపికయ్యాడని తెలిపారు. 5 నుంచి 9 వరకు మహారాష్ట్రలో జరిగే పోటీల్లో పాల్గొంటాడని పేర్కొన్నారు. అధ్యాపకులు సంతోష్, రహీం, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## కోతికి అంత్యక్రియలు..

**బెల్లంపల్లి, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ని ఏఎంసీ రోడ్డు పక్కన మృతి చెందిన ఓ కోతికి అంత్యక్రియలు జరిపి మానవత్వాన్ని చాటుకున్న అనూహ్యమైన ఘటన శనివారం బెల్లంపల్లిలో చోటుచేసుకుంది. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట రోడ్డుపై కోతి చనిపోయినా కోతిని అటుగా వెళుతున్న ఆటోడ్రైవర్ చూశాడు. అందరిలాగా తనకి ఏమి అని నిర్లక్ష్యం చేయలేదు. ఆయన బెల్లంపల్లి బజరంగ్ దళ్ కార్యకర్తలకు సమాచారం అందించారు. వెంటనే బజరంగ్ దళ్ శ్రేణులు కంచ వేణు, పెట్టం అశోక్, సంతోష్ వెల్లి కోతి మృత దేహాన్ని చూసిచలించిపోయారు. కాటన్ డబ్బాలో కోతి మృతదేహాన్ని పోచమ్మ చెరువు స్మశాన వాటికకు తీసుకెళ్లారు. స్మశాన వాటికలో కోతికి అంత్యక్రియలు నిర్వహించారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాల నివారణ

**ఆసిఫాబాద్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని ఎంవీఐ రాజమల్లు అన్నారు. ఆసిఫాబాద్ మండలం అంకుసాపూర్లోని డీటీవో కార్యాలయంలో శనివారం రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మరో అధికారి మోహన్తో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ నెల రోజులపాటు రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్, కార్లు నడిపేవారు సీటు బెల్టు ధరించాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యాలయ ఏవో అరుణబాయి, సిబ్బంది వినీత్, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.



## రేపు గోలేటికి ఎమ్మెల్సీ కవిత

**ఆసిఫాబాద్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

గోలేటి టౌన్షిప్లోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయానికి సోమవారం సాయంత్రం 3గంటలకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వస్తున్నట్లు టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి కార్మికులను ఉద్దేశిస్తూ ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, దుర్గం చిన్నయ్య, టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి హాజరవుతారని తెలిపారు.

## జిల్లాలో పడిపోతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు

### భీంపూర్‌లో 6.2డిగ్రీలు నమోదు


**బోథ్ (ఆదిలాబాద్), జనవరి 4 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో మళ్లీ చలిపులి పంజా విసురుతోంది. రెండు రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. శనివారం జిల్లాలో భీంపూర్ మండలంలో 6.2 డిగ్రీలుగా నమోదైంది. బేలలో 6.9, జైనథ్, మావలలో 7.5, బోథ్లో 8.1, తాంసిలో 8.7, ఆదిలాబాద్ రూరల్లో 8.8, నేరడిగొండలో 9డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వారం క్రితం వరకు కనిష్ట ఉష్ణోగ్రతలు 15నుంచి 18 డిగ్రీలుగా ఉండగా రెండు మూడు రోజులుగా వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో క్రమంగా పడిపోయాయి. వేకువజామున, రాత్రి వేళల్లో చలి తీవ్రత పెరుగుతోంది. దీంతో ఉదయం వివిధ పనులకు వెళ్లే వారు ఇబ్బందులకు గురవుతున్నారు. మరో మూడు రోజుల పాటు వాతావరణం ఇలాగే ఉంటుందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు.



# ప్రజల కోసం అర్ధరాత్రి..!

## చలిని సైతం లెక్క చేయకుండ







- ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్దకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- అటవీ అధికారుల నిర్వాకంతో చెక్ పోస్ట్ వద్ద భారీగా నిలిచిపోయిన వాహనాలు
- కొత్త నిబంధనలపై ఎమ్మెల్యే ఆగ్రహం
- ఉన్నతాధికారులను నిలదీసి వాహనాలను పంపించిన ఎమ్మెల్యే

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

గతంలో ఎన్నడు విధంగా రాత్రి తొమ్మిది గంటల తరువాత కవ్వాల్ అభయ్యారణ్యం గుండా చిన్న వాహనాలు వెళ్ళకూడదని అటవీ అధికారులు కొత్త నిభందనలు తీసుకోరావడంతో శనివారం రాత్రి ఉట్నూర్ మండలం కొత్త గూడ చెక్ పోస్ట్ వద్ద భారీగా కార్లు, ఇతర చిన్న వాహనాలను చెక్ పోస్ట్ సిబ్బంది నిలిపివేశారు. దీంతో ఎముకలు కొరికే చలిలో కార్లలో ప్రయాణిస్తున్న స్త్రీలు వృద్దులు పడరాని పాట్లు పడ్డారు. చెక్ పోస్ట్ వద్ద భారీగా చిన్న వాహనాలు నిలిచి పోయాని తెలుసుకొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హుటాహుటిన స్వయంగా కారు నడుపుకుంటు అర్ధ రాత్రి 12 గంటలకు కొత్త గూడ చెక్ పోస్ట్కు చేరుకొన్నారు. అక్కడ ప్రయాణికులతో మాట్లాడారు. చలిలో వారు పడుతున్న బాధలు చూసి చలించి పోయారు.చెక్ పోస్ట్ సిబ్బందిని నిలదీశారు.. ఉన్నతధికారుల ఆదేశాల మేరకే తాము వాహనాలు నిలిపి వేసామని చెప్పడం తో ఎమ్మెల్యే నిర్మల్ ఎఫ్డిపిటి శాంతారాంతో ఫోన్ మాట్లాడారు. కొత్త నిభందనలు ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యేనే కాకుండా వైల్డ్ లైఫ్ బోర్డు సభ్యుడని కూడ ఉన్న విషయం గుర్తు చేశారు. తనకు తెలియకుండా కొత్త నిభందనలు ఎలా అమలు పరుస్తారని నిలదీశారు.. వెంటనే వాహనాలు విడిచి పెట్టాలని కొరారు. ఆదిలాబాద్ డిఎఫ్ఓతో కూడ ఫోన్లో మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందికి గురి చేసే చర్యలు మానుకోవాలని సూచించారు. చిన్న వాహనాల అనుమతి విషయంలో తాను అటవీ శాఖ మంత్రితో, ప్రిన్సిపల్ చీఫ్ కంజర్వేటర్తో ఉదయమే మాట్లాడుతానని, ఈ అంశం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఉన్నతా స్థాయి నిర్ణయం జరిగే వరకు చిన్న వాహనాలను ఆపకూడదని సూచించారు. వాహనదారులు చల్లటి చలిలో ఇబ్బందులు పడుతున్నారని అధికారులపై ఎమ్మెల్యే ఒత్తిడి తీసుకోరావడంతో అధికారుల ఆదేశం మేరకు బిర్సాయిపేట రేంజ్ అధికారి అరుణ,చెక్ సిబ్బంది వాహనాలను విడిచిపెట్టారు. దీంతో సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఊపిరి పీల్చుకొన్నారు. అర్ధ రాత్రి చలిలో తమ కోసం వచ్చి తమకు సహాయం చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్కు ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

## కళ్లకు గంతలతో నిరసన



**ఆదిలాబాద్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

పెంచిన కూలి రేట్ల జీవో వెంటనే అమలు చేయాలని హమాలీలు చేస్తున్న సమ్మె నాలుగో రోజుకు చేరింది. సివిల్ సప్లయ్ గోడౌన్ ఎదుట హమాలీలు చేపట్టిన స మ్మెలో భాగంగా శనివారం కళ్లకు గంతలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర దేవేందర్ మాట్లాడారు. హమాలీలు నాలుగు రో జులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఒప్పందాలు వెంటనే అ మలు చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇందులో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రాజు, యునియన్ నాయకులు సలీం, మోసిన్, రాజేందర్, రమేశ్, పొచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## చోరీకి పాల్పడిన నిందితుడి అరెస్ట్

**బోథ్ (ఆదిలాబాద్), జనవరి 4 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని ఓ ఇంట్లో దొంగతనా నికి పాల్పడిన నిందితుడు సీసీఎల్ (16) ను అరెస్టు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. బోథ్ బస్టాండ్ సమీపంలోని సూర్యవంశి ఉలాజి అనే వ్యక్తి ఈ నెల రెండవ తేదీన తన పొలం పనుల కోసమని తన ఇంటికి తాళం వేసి వెళ్ళాడు. కాగామధ్యాహ్నం 3 గంటల సమయంలో పొలం పనులు ముగించుకొని ఇంటికి రాగా ఇంటి తాళం పగలగొట్టి ఉంది. తన ప్యాంటు జేబులో ఉంచిన పది వేల రూపా యల నగదు సైతం లేకపోవడంతో దొంగతనం జరిగిందని గుర్తించి పోలీ సులకు ఫిర్యాదు చేశారు. కాగా బాధితుడు ఇంటిపై అమర్చిన సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా నిందితున్ని అరెస్టు చేసి అతని వద్ద నుంచి పది వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## అంబులెన్స్, బైక్ ఢీ ఇద్దరికి గాయాలు

**బెజ్జూర్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

ఏటిగూడెం సమీపంలో 102 అంబులెన్స్, ద్విచక్ర వాహనం ఢీ కొని ఇద్దరికీ గాయాలయ్యాయి. శనివారం బెజ్జూర్ మండలం తలై గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆత్రం నీలయ్య, పానెం భీమయ్యలు ద్విచక్ర వాహనంతో బెజ్జూరుకు వస్తుండగా, బెజ్జూర్ నుండి పాపన్నపేట వైపు 102 అంబులెన్స్ వాహ నం గర్భిణీల కోసం వెళ్తున్న క్రమంలో ఎదురెదురుగా వస్తుండడంతో ఏటిగూడ మూలమలుపు వద్ద ఢీకొన్నాయి. ఈ ఘటనలో మాజీ సర్పంచి ఆత్రం నీలయ్యకు కాలు ఎముక విరిగింది, భీమయ్యకు గాయాలయ్యాయి.

## కొనసాగుతున్న సాయి పారాయణం




**నిర్మల్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో శనివారం రెండోరోజు సాయి పారాయణం కొనసాగింది. ముందుగా షిర్డీకి చెందిన వికాస్రోజ్ ఆధ్వర్యంలో సాయి పాదుకలకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు సాయిబాబా భిక్షాటన తీరు, బాబాకు చేసిన సేవ తదితర విషయాలను వివరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సాయి దీక్షా సేవా సమితిఅధ్యక్షుడు జగన్మోహన్రెడ్డి, సాయి సచ్చరిత్ర రచయిత హేమాడ్ పంత్, భక్తులు పాల్గొన్నారు.

## సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో ప్రతిభ పోటీలు



**నిర్మల్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని దివ్య గార్డెన్లో శనివారం సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీ పరీక్షలు నిర్వహించారు. పరీక్షాపత్రాలను డీఈవో రామా రావు, ఏసీజీ సిద్ధ పద్మ, అధికారులు విడుదల చేశారు. అనంతరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. నూత నంగా ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులు, కొత్త డీఎస్సీ ద్వారా నియమితులైన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు.

**విజేతలు వీరే..**

తెలుగు మీడియంలో కొట్టే హర్షవర్ధన్ ప్రథమ (జెడ్పీహెచ్ఎస్, మస్కాపూర్), బీ కీర్తి ద్వితీయ (జెడ్పీహెచ్ఎస్, మస్కాపూర్), రాచకొండ రాజు తృతీయ (జెడ్పీహెచ్ఎస్, జామ్), ఇంగ్లిష్ మీడియంలో మైసా నందిని ప్రథమ (జెడ్పీహెచ్ఎస్, మస్కాపూర్), విశ్వంత్ ద్వితీయ (జెడ్పీహెచ్ఎస్, కొరిటికల్), అజయ్కుమార్ తృతీయ (జెడ్పీహెచ్ఎస్, లక్ష్మణచాంద, ఉర్దూ మీడియంలో సయ్యద్ దోస్త్ ప్రథమ (జెడ్పీహెచ్ఎస్ బాయ్స్, నిర్మల్), సనా బేగం ద్వితీయ (జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్, నిర్మల్), రిమ్స్ బేగం తృతీయ (జెడ్పీహెచ్ఎస్, ఖానాపూర్) స్థానాల్లో గెలుపొందారు. వీరికి ఫోరం ఆధ్వర్యంలో నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేసి శాలువాలతో సన్మానించారు. ఫోరం అధ్యక్షుడు రాపర్తి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి భూషణ్, ఆంజనేయులు, నకిరెడ్డి నారాయణరెడ్డి, ఎస్పీ నాగరాజు, వినోద్ కుమార్, శేఖర్, శ్రీనివాస్, సిలారి మధు తదితరులు పాల్గొన్నారు.

### ఆశ్రమ పాఠశాలలో

## దుప్పట్లు పంపిణీ



**వాంకిడి, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

వాంకిడి గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఏటిడబ్ల్యూ రమాదేవి దుప్పట్లు పంపిణీ చేశారు. చలి తీవ్రత పెరుగుతున్న క్రమంలో విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేశామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో మాట్లాడి వసతిగృహ సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్ హెచ్ఎం మడవి రమేష్, ఎస్సిఆర్పియార్మి రాజేశ్వర్, ఇన్చార్జీ హెచ్ఎం మంగ, ఉపాధ్యాయ సిబ్బంది, పాల్గొన్నారు.

## పోతురాజ్, ధర్మరాజ్ ఉత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

**కెరమెరి, జనవరి 4 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ఇందాపూర్ సమీపంలో నిర్వహించే పోతురాజ్, ధర్మరాజ్ ఉత్సవాల పోస్టరును శనివారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాదరావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మండల కేంద్రంలో ఎంపీడీవో అంజదాపాషా, తహసీల్దార్ దత్తుప్రసాద్ ఆవిష్కరించారు. ఈ నెల 15, 16, 17 తేదీల్లో నిర్వహించే వేడుకలకు హాజరు కావాలని ఉత్సవ కమిటీ సభ్యులు వారిని ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ పెందోర్ మోతీరాం, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు సిడాం గంగు, చైర్మన్ సిడాం రాజు, వైస్ చైర్మన్ సిడాం ధర్మూ, కో కన్వీనర్ సిడాం భీము, కోశాధికారి సిడాం చిన్నభీము, కారోబార్ సిడాం వొచ్చిరాం పాల్గొన్నారు.





# కాంచన-4.. ఆమెకు గోల్డెన్ ఛాన్స్

కాంచన సిరీస్ చిత్రాలు.. హార్రర్ కామెడీ నేపథ్యంతో రూపొంది ఎలాంటి హిట్ అయ్యాయో అందరికీ తెలిసిందే. కాంచన ఫ్రాంచైజీలో ఇప్పటి వరకు మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాగా.. అన్నీ కూడా మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. ఆడియన్స్ ను కడుపుబ్బా నవ్వించాయి. ఓ రేంజ్ లో మెప్పించాయి. హారర్ థ్రిల్ ను కూడా కలిగించాయి.అయితే హార్రర్ కామెడీ జోనర్ లో సరికొత్త ట్రెండ్ సెట్ చేసిన రాఘవ లారెన్స్.. మూడు భాగాలకు కూడా దర్శకత్వం వహిస్తూ లీడ్ రోల్ లో నటించారు. ఇప్పుడు కొద్ది రోజుల క్రితం కాంచన సిరీస్ లో నాలుగో మూవీని కూడా అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఈ సారి లారెన్స్.. నటిస్తూ దర్శకత్వం చేయడమే కాదు.. నిర్మాతగా కూడా వ్యవహరించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. 2024 సెప్టెంబర్ లో కాంచన-4 షూటింగ్ స్టార్ట్ అవుతుందని ఆ మధ్య జోరుగా ప్రచారం సాగింది. కానీ ఇంకా మొదలు కాలేదు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. క్యాస్టింగ్ ను ఫిక్స్ చేస్తున్నారట మేకర్స్. షూటింగ్ మొదలు పెట్టేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. పొంగల్ తర్వాత షూటింగ్ మొదలుకానున్నట్లు ఇప్పుడు వార్తలు వస్తున్నాయి. అయితే కాంచన-4లో హీరోయిన్ గా పూజా హెగ్డేను సెలెక్ట్ చేసినట్లు కొద్ది రోజుల క్రితం వార్తలు వచ్చాయి. ఆ తర్వాత బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ ను ఫిక్స్ చేసినట్లు టాక్ వినిపించింది. సినిమాల విషయంలో ఎంతో సెలెక్టివ్ గా ఉండే మృణాల్.. మంచి ఛాన్స్ అందుకుందని అనుకున్నారు.

ఇప్పుడు పూజానే హీరోయిన్ గా మేకర్స్ కన్ఫర్మ్ చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే అఫీషియల్ గా అనౌన్స్ చేయనున్నారట. స్పెషల్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేయనున్నట్లు సమాచారం. మొత్తానికి సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్న పూజా.. సూపర్ ఛాన్స్ అందుకున్నారని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.ఇక పూజా సినిమాల విషయానికొస్తే.. విజయ్ దళపతి 69లో హీరోయిన్ గా నటిస్తున్నారు. దళపతి కెరీర్ లో చివరి సినిమా అదే. సూర్య 44లో ఫిమేల్ లీడ్ రోల్ పోషిస్తున్నారు. ఇప్పటికే ఆ మూవీ షూటింగ్ పూర్తి అయింది. వాటితోపాటు మరిన్ని సినిమాల్లో నటిస్తున్నారు. ఇప్పుడు కాంచన-4లో నటించే ఛాన్స్ అందుకున్నారు! మరి పూజా తన అప్ కమింగ్ చిత్రాలతో ఎలాంటి హిట్స్ అందుకుంటారో వేచి చూడాలి.

# రష్మిక రాజీ పడేదేలే..!

కన్నడ భామ రష్మిక మందన్న ఇప్పుడు పాన్ ఇండియా లెవెల్ లో పాపులారిటీ తెచ్చుకుంది. మనలో టాలెంట్ ఉంటే అది ఎప్పటికైనా సరే తెచ్చుకోవాల్సిన గుర్తింపు తెచ్చుకునేలా చేస్తుంది అని రష్మికని చూస్తే అర్ధమవుతుంది. కన్నడలో కిరిక్ పార్టీతో పాపులర్ అయిన అమ్మడు తెలుగులో ఛలో సినిమాతో సూపర్ ఎంట్రీ ఇచ్చింది. ఇక అక్కడి నుంచి రష్మిక కెరీర్ దూసుకెళ్లింది. తెలుగు లో స్టార్ డం కొనసాగిస్తూనే బాలీవుడ్ ఆఫర్లు అందుకుంది. యానిమల్, పుష్ప 2 సినిమాల హిట్ తో పాన్ ఇండియా హీరోయిన్ గా సత్తా చాటుతుంది. ఇక ఇప్పుడు రష్మిక ఉంటే చాలు సినిమా సూపర్ హిట్టే అనే రేంజ్ కి వెళ్లింది. ఈ క్రమంలోనే రష్మికకు వరుస అవకాశాలు వస్తున్నట్టు తెలుస్తుంది. ఫాం లో ఉన్నప్పుడు సినిమాలు రావడం కామనే కానీ వాటిల్లో హిట్ కథలను ఒడిసి పట్టుకోవడం గొప్ప విషయం. అందులో రష్మిక చాలా క్లవర్ అనిపిస్తుంది. ప్రస్తుతం అమ్మడు బాలీవుడ్ తో పాటు సౌత్ సినిమాలను కవర్ చేస్తుంది.తెలుగులో ది గర్ల్ ఫ్రెండ్ సినిమా చేస్తున్న రష్మిక హిందీలో సల్మాన్ ఖాన్ తో సికిందర్ చేస్తుంది. ఈ సినిమాతో పాటు ఛావా ఆల్రెడీ పూర్తి కావొచ్చింది. లేటెస్ట్ గా షాహిద్ కపూర్ తో కాక్ టెయిల్ లో కూడా రష్మిక ఫిక్స్ అయినట్టు తెలుస్తుంది. రష్మిక దూకుడు చూసి మిగతా హీరోయిన్స్ అంతా కుళ్లు కునేలా ఉన్నారు. కమర్షియల్ సినిమాలే కాదు వెరైటీ సినిమాల విషయంలో కూడా రాజీపడేది లేదని అంటుంది రష్మిక. సో చూస్తుంటే నెక్స్ట్ ఇయర్ కూడా రష్మిక నామ సంవత్సరంగా మారేలా ఉందనిపిస్తుంది. నేషనల్ వైడ్ గా ప్రస్తుతం టాప్ హీరోయిన్ ఎవరు అంటే కచ్చితంగా అందరు రష్మిక పేరు చెప్పేస్తారు. ఇక వరుస ఛాన్సులు, హిట్లతో డిమాండ్ పెరగడంతో రెమ్యునరేషన్ కూడా పెంచే ఆలోచనలో ఉందట క్రష్మిక. అమ్మడి హిట్ ఫాం చూసిన ఎవరైనా సరే ఆమె అడిగినంత పారితోషికం ఇవ్వడంలో అసలు వెనక్కి తగ్గరని చెప్పొచ్చు.





# బాలీవుడ్ స్టార్ సోహైల్ ఫస్ట్ టాలీవుడ్ మూవీ ఫస్ట్ లుక్!

నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో రూపొందుతున్న భారీ యాక్షన్ సినిమా షూటింగ్ కార్యక్రమాలు చివరి దశకు వచ్చాయి. వచ్చే ఏడాదిలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నట్లు ఇటీవల నిర్మాత కళ్యాణ్ రామ్ ప్రకటించారు. నందమూరి కళ్యాణ్ రామ్ కెరీర్ లో 21వ సినిమాగా రూపొందుతున్న ఈ సినిమాలో పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. ఈ సినిమాలో కళ్యాణ్ రామ్‌కి జోడీగా సాయి మంజ్రేకర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ అమ్మడు టాలీవుడ్‌లో గతంలో నటించినా పెద్దగా గుర్తింపు దక్కించుకోలేదు. కానీ ఈ సినిమాతో ఆమెకు మంచి గుర్తింపు దక్కే అవకాశాలు ఉన్నాయని మేకర్స్ అంటున్నారు. కళ్యాణ్ రామ్‌తో పాటు ఈ సినిమాలో లేడీ అమితాబ్ బచ్చన్‌గా పేరున్న సీనియర్ నటి విజయశాంతి కీలక పాత్రలో కనిపించబోతున్నారు. అంతే కాకుండా బాలీవుడ్ స్టార్ నటుడు సోహైల్ ఖాన్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఆయన పుట్టిన రోజు నేడు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులు సోషల్ మీడియా ద్వారా ఫోటోలను షేర్ చేశారు. ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కళ్యాణ్ రామ్ ను ఢీ కొట్టే విలన్ పాత్రలో సోహైల్ ఖాన్ కనిపించబోతున్నాడని తెలుస్తోంది. సినిమాలోని ఆయన లుక్‌ను బర్త్ డే సందర్భంగా విడుదల చేసి ప్రత్యేకంగా యూనిట్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సినిమా షూటింగ్ ఇటీవల హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో నిర్వహించారు. ఆ షెడ్యూల్‌లో కళ్యాణ్ రామ్‌తో పాటు సోహైల్ ఖాన్‌లు పాల్గొన్నారు. సినిమాలోని కీలక సన్నివేశాల షూటింగ్ పూర్తి అయ్యిందని, విజయశాంతిపై కొన్ని కీలక సన్నివేశాలతో పాటు, హీరో, హీరోయిన్‌లపై సాంగ్స్, కొన్ని యాక్షన్ సీన్స్ షూట్ చేస్తే సినిమా షూటింగ్ పూర్తి అయినట్లే అంటూ యూనిట్ సభ్యులు చెబుతున్నారు. కనుక శ్రీకాంత్ విస్సా కారణంగా కళ్యాణ్ రామ్ ఈ సినిమాతో విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. విజయశాంతి చాలా కాలం తర్వాత నటిస్తున్న సినిమా కావడంతో సాధారణంగానే అంచనాలు భారీగా ఉంటాయి. మరి ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమా ఉంటుందా అనేది చూడాలి.

ప్రభాత సమాచారం Digital Edition
ఆదిలాబాద్ ఉమ్మడి
జిల్లా వార్తలు

https: epaper.prabhathasamacharam.com



## అందరి భాగస్వామ్యంతో
# నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేద్దాం



### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ ఉత్సవాలను ప్రజలందరి భాగస్వామ్యంతో విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం స్థానిక ఎన్టిఆర్ స్టేడియంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి నిర్మల్ ఉత్సవాల ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. స్టాళ్ళు, వేదిక, మరుగుదొడ్లు, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నూతన సంవత్సరంలో నూతనంగా నిర్వహిస్తున్న నిర్మల్ ఉత్సవాలను ప్రజలందరి భాగస్వామ్యంతో విజయవంతం చేద్దామని అన్నారు. రేపటి నుండి (ఆదివారం) ఈ నెల 7 వ తేదీ వరకు మూడు రోజుల పాటు స్థానిక ఎన్టిఆర్ స్టేడియంలో నిర్వహించనున్న నిర్మల్ ఉత్సవాల కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేసేలా ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో నిర్మల్ ఉత్సవాలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఎన్టీఆర్ స్టేడియంలో వేరువేరుగా ప్రవేశము, నిష్క్రమనం ఏర్పాట్లు చేయాలనీ వాహనాల పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. షీ టీమ్ ఏర్పాటు చేయాలనీ, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లను చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిర్మల్ ఉత్సవాలను సీసీ కెమెరాల నిఘాలో పర్యవేక్షించాలన్నారు. విద్యుత్, ఫైర్ సిబ్బంది నిరంతరం అప్రమంతంగా ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. త్రాగునీరు ఏర్పాటు చేయాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. నిరంతరం కార్యక్రమ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నిర్మల్ ఉత్సవాలు, ఐ లవ్ నిర్మల్ వంటి సెల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేయాలనీ అన్నారు. శాఖల వారీగా అధికారులకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించే ఉత్సవాల విజయవంతానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఉపేంద్ర రెడ్డి, ఆర్డిఓ రత్న కళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డీఈఓ పి. రామారావు ఆర్ అండ్ బి ఈ ఈ అశోక్ కుమార్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. నిర్మల్ ఉత్సవాలలో పాల్గొనేందుకు రాష్ట్ర మంత్రి సీతక్క రానున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఆర్టిఏ మెంబర్ల నియామకం

- ఆదిలాబాద్ జిల్లాకు దూట రాజేశ్వర్
- నిర్మల్ జిల్లాకు తుమ్మల మల్లేశం




**ఉట్నూర్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
రవాణా శాఖలో జిల్లాల వారిగా ఆర్టిఏ మెంబర్లను ప్రభుత్వం నియమించింది. ఆదిలాబాద్ జిల్లాకు ఉట్నూర్ మండలం లక్కారం కు చెందిన దూట రాజేశ్వర్ నియామకమయ్యారు. నిర్మల్ జిల్లాకు కడం మండలం చిన్న బెల్లల్‌కు చెందిన తుమ్మల మల్లేశంను ఆర్టిఏ మెంబర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## 'పది'లో అత్యుత్తమ ఫలితాల
# సాధనకు కృషి చేయాలి

**మంచిర్యాల, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
మార్చిలో జరిగే పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఈవో యాదయ్య పేర్కొన్నారు. శనివారం మంచిర్యాలలోని జిల్లా సైన్స్ కేంద్రంలో ఎంఈవోలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. డీఈవో మాట్లాడుతూ వంద శాతం ఫలితాలు, విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. వెనుకబడి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని సూచించారు.

# జన్నారం మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా దుర్గం లక్ష్మి నారాయణ

## వైస్ చైర్మెన్‌గా సయ్యద్ ఫసిఉల్ల నియామకం - ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**ఉట్నూర్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా జన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యావర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మెన్ గా జన్నారం మండలం ధర్మారం గ్రామానికి చెందిన దుర్గం లక్ష్మి నారాయణను నియమించారు. వైస్ చైర్మెన్‌గా జన్నారం మండల పొన్కల్‌కు చెందిన సయ్యద్ ఫసిఉల్లను నియమించారు. సభ్యులుగా ఎల్ల లావణ్య,




లకవత్ తిరుపతి, పూసం సోనేరావ్, పులిషెట్టి లావణ్య,అంబడిపల్లి నర్సయ్య, రేగుంట ప్రదీప్,ముత్యం రాజన్న,బెడద సత్తయ్య,గర్వదుల సత్య గౌడ్,బెనవేని రాజన్నలను సభ్యులుగా నియమించారు వారితో పాటు పొన్కల్ ప్యాక్ చైర్మన్ మంచిర్యాల జిల్లా మార్కెటింగ్ అధికారి, మంచిర్యాల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జన్నారం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి సభ్యులుగా ఉంటారని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నేడు మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

# ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ముఖాడే ఉత్తం

## వైస్ చైర్మన్‌గా సోయం మారుతి నియామకం

**ఇంద్రవెల్లి, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యావర్గాన్ని నియమిస్తూ.. ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేసింది.చైర్మన్ గా ఇంద్రవెల్లి మండలం ఆంజీ గ్రామానికి చెందిన ముఖాడే ఉత్తంను నియమించారు. వైస్ ఛైర్మన్‌గా గాదిగూడా మండలం పునాగూడ గ్రామానికి చెందిన సోయం మారుతిని నియమించారు. సభ్యులుగా సిడం జంగు, కొడప ఆచపతరావు, ఆడే గణేష్, చాహకటి మాణిక్ రావు, గేడం పర్శురాం, దుర్వ ఆనందరావు,సోయం సుమన్ బాయి, ఎద్దుల ఇంద్రాబాయి, కొడప శ్రీకాంత్, చవాన్ ప్రకాష్,లను సభ్యులు గా నియమించారు.వారితో పాటు ఇంద్రవెల్లి ప్యాక్ చైర్మన్,ఆదిలాబాద్ జిల్లా మార్కెటింగ్ అధికారి,ఉట్నూర్ డివిజన్ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్,ఇంద్రవెల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి సభ్యులుగా ఉంటారని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.




**ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపిన పాలకవర్గం..**
ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం, వైస్ చైర్మన్ సోయం మారుతీలు మాట్లాడుతూ... వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకంలో కీలక పాత్ర పోషించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జీసీసీ మేనేజర్
# బొజ్జ నాయక్ సస్పెన్షన్?

**ఆసిఫాబాద్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**



ఆసిఫాబాద్ జిల్లాలోని జీసీసీ మేనేజర్ బొజ్జ నాయక్‌ను సస్పెండ్ చేస్తూ ఐటీడీఏ పీఓ ఖుష్బూగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల జీసీసీ సంబంధించిన సరుకులను కాగజ్ నగర్‌లోని ఓ ఇంట్లో దింపుతుండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టగా జీసీసీ సామగ్రి పక్కదారి పట్టిస్తున్న ట్లు ఉన్నతాధికారులకు నివేదిక అందించారు. దీంతో పీఓ ఆయనును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# సెక్షన్ ఆఫీసర్ సస్పెన్షన్

**జన్నారం, జనవరి 4 (ప్రభాత సమాచారం)**



జిల్లా కవ్వాల పులుల అభయారణ్యంలోని జన్నారం రేంజ్ చింతగూడ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మధుకర్‌ను కాలేశ్వరం జోన్ సీసీఎఫ్ ప్రభాకర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించారనే అభియోగం మేరకు మధుకర్‌ను సస్పెండ్ చేసినట్లు జన్నారం ఇన్చార్జి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వి.సుష్మారావు శనివారం తెలిపారు. జన్నారం ఫారెస్ట్ రేంజ్‌లోని పైడిపల్లి అటవీ బీటులో ఈ మధ్య కాలంలో కలప అక్రమ రవాణా ఎక్కువగా జరిగిందని, కలప స్మగ్లర్లతో కుమ్మక్కయ్యాడని, విధుల్లో నిర్లక్ష్యం వహించారనే పలు ఆరోపణ నేపథ్యంలో మధుకర్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిసింది.

# వేతనాలు పెంచాలని వినతి

**ఆసిఫాబాద్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
25 ఏళ్లుగా శాఖా గ్రంథాల యాల్లో పనిచేస్తున్న తమకు వేతనాలు పెంచాలని జిల్లాలోని పార్ట్ టైం స్వీపర్లు శనివారం హైదరాబాద్ రాష్ట్ర గ్రంథా లయ పరిషత్ చైర్మన్ రియాజు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ స్వీపర్లకు మొదట రూ.650, రూ.1250 ఇవ్వగా.. గతేడాది ఫిబ్రవరి నుంచి రూ.6వేలు చెల్లిస్తున్నారని తెలిపారు. రూ.20వేలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల ని కోరారు. సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించాలని విన్నవించారు. సయ్యద్ సలీం, గోపి, అరుణ, బుచ్చన్న, రాజన్న, రామయ్య, రాజారాం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# 25వ రోజుకు చేరిన సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగుల నిరసన

**ఆదిలాబాద్, జనవరి 4 (ప్రభాత సమాచారం)**
తమకు ఉద్యోగ భద్రత కల్పించాలనే డిమాండ్‌లతో సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. 25వ రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ ఉద్యోగులు శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. కలెక్టరేట్ ఎదుట గల సమ్మె శిబిరం నుంచి క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి బైఠాయించారు. కంది శ్రీనివాస్ అందుబాటులో లేకపోవడంతో వన్డేన్ సీఐ సునీల్ కుమార్ ఫోన్ ఉద్యోగ సంఘ నాయకులతో మాట్లాడించారు. వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. కార్యక్రమంలో పడాల రవీందర్, ప్రియాంక, ధరంసింగ్, కేశవ్, శ్రీకాంత్, అర్చన, వెంకటి, భోజన్న, రాజన్న, మమత తదితరులు పాల్గొన్నారు.

